ఎల్ఓసీ అందజేత

లావణ్య కుటుంబానికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 12: గౌతంనగర్ డివిజన్‌కు చెందిన ఓ కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 39వేల ఎల్ఓసీ చెక్కును లావణ్య కుటుంబానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీతా రాముయాదవ్, బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో చిలుకానగర్ చౌరస్తా సుందరీకరణ

చిలుకానగర్‌లో వివేకానందుడి విగ్రహ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్

రామంతాపూర్,ఫిబ్రవరి 12: త్వరలో చిలుకానగర్ చౌరస్తా సుందరీకరణ పనులు చేపడుతామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం చిలుకానగర్ చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి పెయింటింగ్ , కూలిన ప్రహరీ,నూతన గేట్,మెట్ల నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివేకానంద సంఘం అభ్యర్థనమేరకు రూ.95వేలతో ఈ మరమ్మతులు చేపట్టామన్నారు. త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వివేకానంద సంఘం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ వినెల్ గౌడ్,ఏఈ వినీత్ రావు,నాయకులు కొండల్‌రెడ్డి,అశోక్‌చారి,సుందర్,సత్యనారాయణ,ప్రసాద్‌చారి పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం టీఈఈ 1104 కృషి

బోడుప్పల్, ఫిబ్రవరి 12: తెలంగాణ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ 1104 యూనియన్ వజ్రోత్సవ వేడుకలు బోడుప్పల్ సబ్‌స్టేషన్‌లో బుధవారం యూనియన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. టీఈఈ 1104 యూనియన్ ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్మికుల హక్కుల కోసం, సంక్షేమం కోసం టీఈఈ 1104 యూనియన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని ఏఈ వేణుగోపాల్ కొనియాడారు. కార్యక్రమంలో ప్రాంతీయ అధ్యక్షులు, అదనపు కార్యదర్శి డి సతీష్‌రెడ్డి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కిశోర్ రాజు, కేశవరావు, వేణుగోపాల్ రెడ్డి, బాలచందర్ జిన్నా, సాహెబ్ సాగర్, నరసింహ, మల్లారెడ్డి, శ్రీనివాస్ నాయక్ భూక్యా తదితరులు పాల్గొన్నారు

డబుల్ ఇండ్ల పంపిణీలో ఉద్రిక్తత



చీర్యాల్ గ్రామంలో జరిగిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాల పంపిణీలో నేతలు, అధికారులను నిలదీస్తున్న స్థానికులు, బీజేపీ సీనియర్ నేత కోల బాల్‌రాజ్‌యాదవ్

- చీర్యాల్ గ్రామంలో ఘటన
- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 40మంది లబ్ధిదారుల ఎంపిక
- కాంగ్రెస్ హయాంలో లబ్ధిదారుల సంఖ్య తగ్గింపు
- నేతలను నిలదీసిన స్థానికులు, బీజేపీ నాయకులు

కీసర, ఫిబ్రవరి 12: దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని చీర్యాల్ గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాల పంపిణీలో పెద్ద గందరగోళం జరిగింది. ఈ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు తోటకూర వజ్రేష్‌యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్‌లు విచ్చేశారు. చీర్యాల్ గ్రామంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 40 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లకు కేటాయించిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 40మంది లబ్ధిదారులకు కాకుండా కేవలం 27 మంది కే మాత్రమే పట్టాలు ఇవ్వడంలో అంతర్యం ఏంటని చీర్యాల్ బీజేపీ నేత కోల బాల్‌రాజ్‌యాదవ్, లబ్ధిదారులు తీవ్ర స్థాయిలో నేతలపై విరుచుకుపడ్డారు. పట్టాలు రాని 13 మంది లబ్ధిదారులు ఏకంగా పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యలేతో పాటు నేతల ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. స్థానికులకు పట్టాలు ఇవ్వకుండా బయటి వారికి ఏ విధంగా పట్టాలు ఇస్తారని మహేందర్‌రెడ్డి, తోటకూర వజ్రేష్‌యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్, హరివర్ధన్‌రెడ్డిలను వారు నిలదీశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో 40మందికి ఇంటి పట్టాలు ఇస్తే కేవలం 13 మందికి కట్ చేసి 27 మంది కే ఏ విధంగా ఇస్తారని కోల బాల్‌రాజ్‌యాదవ్ తీవ్ర స్థాయిలోధ్వజమెత్తారు.గొడవ పెద్దది కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని సముదాయించారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి : మర్రి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం ఎమ్మెల్సీ కవితను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా జాగృతి మహిళా నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే బండారికి పరామర్శ

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డిని పరామర్శించి ఓదారుస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి,ఎమ్మెల్యే ముఠాగోపాల్

కాప్రా, ఫిబ్రవరి 12: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకట్‌రెడ్డి భార్య బండారి పద్మ ఇటీవల మృతి చెందడంతో బుధవారం సైనిక్‌పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని, ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి వెంకట్‌రెడ్డిని, మాజీమంత్రి ఓదార్చారు. అనంతరం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సైనిక్‌పురి చేరుకొని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, ఆయన సోదరుడిని పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సోదరుడు బండారి నీలంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గురుకుల్ విద్యాలయ పరిరక్షణకు ఐక్యంగా పోరాటం



ఘట్‌కేసర్ పోస్టాఫీస్ వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12: గురుకుల విద్యాలయ పరిరక్షణ కోసం సమైక్యంగా పోరాటం చేసి సాధిస్తామని గురుకుల విద్యాలయ పూర్వ విద్యార్థి అందేలా అభిలాష్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద గురుకుల విద్యాలయానికి పూర్వవైభవం వచ్చేలా అభివృద్ధి చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో ఆయన పాల్గొని సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాలను పం పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసానియాదగిరి యాదవ్, వార్డు సభ్యులు వెంకటేష్, పూర్వ విద్యార్థులు ఆంజనేయులు పంతులు, శశిధరన్, సయ్యద్ అహ్మద్, సత్యనారాయణ, కేఫా, అక్బర్, గోవర్ధన్ రెడ్డి, సార శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థులకు జీఎస్టీపై కార్యశాల

రామంతాపూర్,ఫిబ్రవరి 12: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం తరపున విద్యార్థులకు థియరీ,ప్రాక్టీస్ ఆఫ్ జీఎస్టీ ట్యాలీ ఈఆర్‌పీ9పై బుధవారం కార్యశాలను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలోనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు జీఎస్టీ ట్యాలీ కోర్సు నేర్చుకున్న తర్వాత కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు.నల్గొండ రెడెన్సియల్ మహిళా కళాశాల ఎన్.అపర్ణ జీఎస్టీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జీఎస్టీ రకాలు,ఉపయోగాలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. జీఎస్టీపై పట్టు సాధించాలని వాణిజ్య విభాగాధిపతి డాక్టర్ చిందం సత్యనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రవికుమార్,అకాడమిక్ కోర్డినేటర్ కె. గీత,డా.వి. చంద్రకళ,అధ్యాపకులు డా, ఎన్‌రాజశ్రీ,తిరుపతయ్య,జె. విశ్వనాథ్‌కుమార్, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, చంద్రసాగర్, వెంకటేశ్వర్లు,శ్రీదేవి,మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీఎస్టీపై కార్యశాలను వింటున్న విద్యార్థులు

ఆటల పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ

రామంతాపూర్,ఫిబ్రవరి 12: రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో తెలంగాణ ఇంటర్ పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడలు బుధవారంతో ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో విజేతలకు మైదానంలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్ సర్టిఫికెట్స్, బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. అందరి సహకారంతో రాష్ట్ర స్థాయి క్రీడలు విజయవంతంగా ముగిశాయన్నారు. కార్యక్రమంలో పలు విభాగాల అధిపతులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు సర్టిఫికెట్స్,బహుమతులు అందజేసిన ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్

వేంకటేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ బాధ్యతలు స్వీకరణ

నూతన కమిటీసభ్యులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి12: దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె. మోహన్ రెడ్డి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ.బీ.రవీంద్రారెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు సానాది శంకర్, గుడిదేన పద్మావతి, జెక్కనీ శ్రీధర్ (రాజు) నిజంపురం, మోర పాండు, శ్రీకాంత్, వెలమాజాల రవీందర్ రెడ్డి, బొండ్లి కుమార్‌సింగ్, వడ్ల ఎగొండ, పెండం అనిత, మన్య హేమంత్ కుమార్, వెంకట స్వామి, కొత్త సంజయ్ కుమార్, బండారు రత్నాకర్ రావు, పిట్ల గణేష్‌ట కమిటీ సభ్యుల కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏబీ. రవీంద్రారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేంకుమార్, జిడి సంపత్, గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి బంగారు పతకం

విద్యార్థిని ఎస్.వర్షిణిని సన్మానిస్తున్న అధ్యాపకులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 12: విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు, ఆత్మరక్ష విద్యలోనూ ప్రావీణ్యాన్ని పొంది ఉండాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట) ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్, పీడీ హైమావతి అన్నారు. కళాశాలకు చెందిన ఎస్.వర్షిత ఇటీవల జరిగిన సీనియర్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించి బెస్ట్ బాక్సర్ అవార్డును గెలుచుకుంది. దీంతో బుధవారం కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ స్రవంతి, పీడీ హైమావతి, హౌస్ మాస్టర్ అనుపమ, కల్చరల్ కోఆర్డినేటర్ జి.ధనవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అనురాగ్'లో స్టూడెంట్ క్లబ్ ప్రారంభం

స్టూడెంట్ క్లబ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ అపూర్వ్ కుమార్ తదితరులు

పోచారం,ఫిబ్రవరి12: పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం అనురాగ్ యూనివర్సిటీలో బుధవారం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో స్టూడెంట్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా ఫెడరేషన్ ఇన్నోవేషన్ సైన్స్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసర్ డాక్టర్ అపూర్వ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈక్లబ్‌ను ప్రారంభించారు. క్లబ్ లోగోను డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ విజయ కుమార్,మెకానికల్ విభాగ అధిపతి డాక్టర్ కె.శ్రీనివాస చలపతి,డాక్టర్ సికిందర్ బాబ, డాక్టర్ కృష్ణయ్య ఆవిష్కరించారు.బాయిలింగ్ ఇన్ లిక్విడ్ సోడియం అనే అంశం పై పలువురు ప్రసంగించారు.

లిక్విడ్ సోడియం ప్రయోజనాలు,విశిష్టత, వాటి అప్లికేషన్‌పై వివరించారు.క్లబ్ ప్రతినిధులు జి.అ రుణ్ రెడ్డి,డాక్టర్ వి.విశ్వనాథ్,డాక్టర్ బీపీ మద్దలేటి,డాక్టర్ వి.శ్రీకాంత్ ,కె.సందీప్ కుమార్,హెచ్.అమరేష్,టి.అనూహ్య అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యప్రదర్శన



కూచిపూడి నృత్య ప్రదర్శనలో జ్ఞాపిక అందుకుంటున్న మోక్ష ధృతి

ఘట్ కేసర్, ఫిబ్రవరి 12: నగరంలోని అన్నమయ్యపురంలో బుధవారం నిర్వహించిన అన్నమయ్య స్వరార్చన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్యార్చనలో లహరి డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ ఝాన్సీ రామ్ శిష్యురాలు కుమారి మోక్ష ధృతి చేసిన జతిశ్వరం, పలుకే బంగారమాయెనా నృత్య ప్రదర్శనలో అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించి ప్రశంసలు అందుకుంది. సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ నందకుమార్ జ్ఞాపికలతో సత్కరించారు. మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభినందించారు.

కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కీసరగుట్ట ఆలయ నూతన ట్రస్టుబోర్డు సభ్యులు

కీసర, ఫిబ్రవరి 12: కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. కీసరగుట్టలో 13 మంది ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్నం మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జీ తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఆలయ ప్రాంగణమందిరంలో నూతన ట్రస్టు బోర్డు సభ్యులు మధుసుదన్‌రెడ్డి, కె. కృష్ణారెడ్డి, రాజుయాదవ్, ప్రవీన్‌కుమార్, ముత్యాలు, దుర్గా ప్రసాద్‌గౌడ్, అమరేందర్, కుమార్, రాజిరెడ్డి, అనిత, శంకరయ్య, సాయులు, ప్రభాకర్‌గౌడ్‌ల చేత వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రమాణ స్వీకారణం చేయించారు.

అనంతరం స్వామివారికి ముఖ్య అతిథులు పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ నారాయణశర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి.

మేడ్చల్, ఫిబ్రవరి 12: గ్రంథాలయాల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా 2025-26వార్షిక బడ్జెట్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీల్లో 14 శాఖా గ్రం థాలయాల మం జూరు, గ్రంథాలయ పన్ను రూ.4కోట్లు వసూలు, ప్రస్తుతం ఉన్న శాఖా గ్రంథాలయాల్లో మౌలి క వసతులు కల్పించడం భవన నిర్మాణాల నిర్మాణాలకు రూ.15 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి మున్సిపాలిటీలో 5 పఠన మందిరాలను ఏర్పా టు చేసేలా కోటి రూపాయలు కేటాయించినట్లు వివరించారు. వివిధ పద్దులు కలిపి 20 కోట్ల88 లక్షలవార్షిక బడ్జెట్‌ను, రూ. 15 లక్షల 88 వేలు మిగులుతో ఆమోదించి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో సభ్యు లు, కార్యదర్శి పి .సురేష్ బాబు పాల్గొన్నారు.

స్లాబ్ నిర్మాణ పనులు పరిశీలన

వార్డు కార్యాలయంపై రెండో అంతస్తు స్లాబ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌పన్నాల దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్, ఫిబ్రవరి 12: మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంపై రెండో అంతస్తుపై స్లాబ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పైఅంతస్తు ఏర్పాటు చేయడం వల్ల కులసంఘాలకు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందు కు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, రామారావు, నాయకులు ప్రవీణ్,దయాకర్‌రెడ్డి,శ్రీనివాస్, రఘు, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఓపెన్ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉప్పల్, ఫిబ్రవరి 12: విశాఖపట్నంలో జరిగిన 2వ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌పోటీల్లోనాచారానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఈ పోటీల్లో భారత్, నేపాల్, శ్రీలంక, చైనా, సింగపూర్, మలేషియా క్రీడాకారులు పోటీపడ్డారు. నాచారానికి చెందిన డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు షిహాన్ నల్లా శివ ప్రసాద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన క్రీడాకారులు వివిధ విభాగాల్లో తమ ప్రతిభను, సాంకేతికతను ప్రదర్శించారు. ఎ. సారా, ఎన్.కీర్తి, డి .కార్తీక, ఎ. యువన్, కె. టియ, కె.చందన్, ఎన్. నితేష్, వి.సాకేత్, సాహితీ, అనిషా, ప్రణవ్ తమ ప్రతిభతో బంగారం, వెండి, కాంస్య పతకాలు సాధించారు. విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు.కోచ్‌లు, వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్టీఏ సభ్యుడిగా బీమిడి జైపాల్‌రెడ్డి నియామకం

జైపాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్టీఏ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

శామీర్‌పేట, ఫిబ్రవరి 12: జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) సభ్యుడిగా దేవరయాంజాల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ బీమిడి జైపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని కాపాడుకుంటే ఆర్టీఏ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నాడు.

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ (ఇంటిగ్రేటెడ్ కోర్స్) 5, 7, 9 సెమిస్టర్ల రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 17వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 20వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఎంఈ, ఎంటెక్ (ఏఐసీటీఈ) మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్ష ఫీజును ఈ నెల 20వ తేదీలోగా, రూ.500 అపరాధ రుసుముతో 22వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

బంగారు గొలుసు చోరీ

మల్కాజిగిరి, ఫిబ్రవరి 12: ప్రభుత్వ దవాఖానలో బంగారు గొలుసు చోరీ జరిగిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... వాణీనగర్‌కు చెందిన సుద్దాల ఉషా అనారోగ్యంతో ఆదివారం మల్కాజిగిరిలోని ప్రభుత్వ దవాఖానలో అడ్మిట్ అయింది. మంగళవారం రాత్రి దవాఖానలో మాత్రలు వేసుకుని నిద్రపోయింది. తెల్లవారి చూసేసరికి మెడలో బంగారు గొలుసు కనిపించ లేదు. ఇదే విషయాన్ని అధికారులకు తెలిపింది. బంగారు గొలుసు చోరీ అయిందని గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పీజీ కోర్సుల పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సుల పరీక్ష తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోల్లో ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్ డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ, ఎంకామ్ (ఐఎస్) తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించినట్లు గతంలో ప్రకటించామని గుర్తు చేశారు. పరీక్షలను అదే తేదీ నుంచి ప్రారంభిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే ఇతర తేదీలను మార్చినట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్ సైట్ లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు బీసీఏ అన్ని సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఓయూ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి.రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే బీఏ, బీబీఏ, బీకామ్, బీసీఏ తదితర యూజీ కోర్సులతోపాటు ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ కోర్సు ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.